




# క్రైమ్ THE మిర్రర్ ®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు



గురువారం 28-05-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్





### మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ఘన ప్రారంభం

### ప్రజా రవాణాలో కొత్త అధ్యాయం.. కాలుష్య రహిత నగర దిశగా కీలక అడుగు

# కూకట్‌పల్లి డిపోకు 60 ఎలక్ట్రిక్ బస్సులు

హైదరాబాద్ నగర ప్రజా రవాణా వ్యవస్థను మరింత ఆధునికంగా, పర్యావరణ హితంగా తీర్చిదిద్దే దిశగా కూకట్‌పల్లి డిపోకు 60 నూతన ఎలక్ట్రిక్ బస్సులను కేటాయిస్తూ ఘన ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆర్టీసీ వ్యవస్థలో పలు కీలక సంస్కరణలు చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో ఇప్పటికే 545 ఎలక్ట్రిక్ బస్సులు సేవలందిస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా మరో 2,200 ఈవీ బస్సులను ప్రవేశపెట్టేందుకు చర్యలు కొన సాగుతున్నాయని వెల్లడించారు. హైదరాబాద్ నగర పరిధిలో కొత్త కాలనీలు వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రజా రవాణా వ్యవస్థను కూడా అదే స్థాయిలో విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజలకు సౌకర్యవంతమైన, కాలుష్య రహిత, ఆధునిక రవాణా సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తోందని బండి రమేష్ తెలిపారు. త్వరలోనే పెండింగ్ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారి ఆర్థిక భారం తగ్గిందని, కొత్త బస్సుల కొనుగోలు ద్వారా మహిళలను ప్రజా రవాణా వ్యవస్థలో భాగస్వాములుగా నిలబెట్టామని పేర్కొన్నారు.

## నకిలీ ఆన్‌లైన్ షాపింగ్ ప్రకటనలపై అప్రమత్తంగా ఉండాలి: జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

### ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్, టెలిగ్రామ్ వేదికగా పెరుగుతున్న సైబర్ మోసాలు.. భారీ డిస్కౌంట్లు, నకిలీ వెబ్‌సైట్ల పేరుతో ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్న నేరగాళ్లు



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 27:** సోషల్ మీడియా వేదికలైన ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్, టెలిగ్రామ్‌లలో నకిలీ ఆన్‌లైన్ షాపింగ్ ప్రకటనల ద్వారా సైబర్ మోసాలు పెరుగుతున్నాయని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ హెచ్చరించారు.బ్రాండెడ్ షూస్, ఎలక్ట్రానిక్స్, దుస్తులు, గ్యాడ్జెట్లు, లగ్జరీ వస్తువులను భారీ తగ్గింపు ధరలకు అందిస్తున్నట్లు నకిలీ స్పాన్సర్డ్ ప్రకటనలు రూపొందించి ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. బాధితులు ఆన్‌లైన్‌లో చెల్లింపులు చేసిన తర్వాత వస్తువులు అందకపోవడమే కాకుండా, బ్యాంకింగ్ వివరాలు, వ్యక్తిగత సమాచారం కూడా దుర్వినియోగానికి గురయ్యేప్రమాదం ఉందన్నారు. సైబర్ మోసాలను ఎలా గుర్తించాలి? **అసాధారణ డిస్కౌంట్లు, ఫ్లాష్ సేల్స్, కాష్ ఆన్ డెలివరీ సౌకర్యం లేకపోవడం, కొత్తగా సృష్టించిన సోషల్ మీడియా పేజీలు, అనుమానాస్పద యూఆర్ఎల్‌లు, నకిలీ వెబ్‌సైట్లు, తప్పుడు రివ్యూలు, ఫాలోవర్స్, ముందస్తు చెల్లింపుల కోసం ఒత్తిడి చేయడంప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు: ఆన్‌లైన్ చెల్లింపు ముందు వెబ్‌సైట్, యూఆర్ఎల్‌ను పరిశీలించాలి, పేజీ హిస్టరీ, రివ్యూలు, ఫాలోవర్స్‌ను ధృవీకరించాలి, తెలియని స్పాన్సర్డ్ ప్రకటనలపై క్లిక్ చేయకూడదు, సురక్షితమైన చెల్లింపు పద్ధతులను మాత్రమే ఉపయోగించాలి, ఓటీపీలు, బ్యాంకింగ్ వివరాలు ఎవరికీ పంచుకోవద్దు.** సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలని జిల్లా పోలీసులు సూచించారు.



ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులే పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. మందమర్రి మండలం అందుగులపేటలోని శ్రీ కన్వెన్షన్ హాల్‌లో ప్రభుత్వ పాఠశాలల పదో తరగతి టాపర్లకు నిర్వహించిన అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించి అభినందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో **50** వేల మంది ఉపాధ్యాయులను భర్తీ చేసినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.చెన్నూరు నియోజకవర్గంలోని పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నామని మంత్రి చెప్పారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాలకు సమ న్యాయం: నీలం మధు ముదిరాజ్

### మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమితులైన చాకలి ఐలమ్మ మనవరాలు చిట్యాల శ్వేత.. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి.. శ్వేతను శాలువాతో సత్కరించి, అభినందించిన కాంగ్రెస్ నేత నీలం మధు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలిసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి తదితరులు(

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** మహేశ్వరం నియోజకవర్గంలోని ప్రశాంతి హిల్స్ డివిజన్ పరిధిలోని నంది హిల్స్ ప్రాంతంలో రోడ్ నెం.1, 3లో 30 లక్షల వ్యయంతో 325 మీటర్ల పొడవుతో చేపట్టనున్న సీసీ రోడ్ నిర్మాణ పనులకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, కాలనీల అభివృద్ధికి మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ, విద్యుత్ వంటి సౌకర్యాలు అందేలా దశలవారీగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రశాంతి హిల్స్ డివిజన్‌కు చెందిన నాయకులు, వివిధ డివిజన్ల మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కాలనీ వాసులు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి డిపోకు 60 ఎలక్ట్రిక్ బస్సులు



**కూకట్‌పల్లి, మే 27 (క్రైమ్ మిర్రర్)** మహిళల భద్రత, సౌకర్యం, భాగస్వామ్యం పెంపు కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. కూకట్‌పల్లి డిపో విస్తరణలో భాగంగా ఐదు ఎకరాల స్థలంలో కొత్త డిపో ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. భవిష్యత్తులో మరిన్ని ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చి కూకట్‌పల్లి ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో కాలుష్య రహిత ప్రజా రవాణా కేంద్రంగా మార్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈవీ బస్సుల ప్రారంభంతో కూకట్‌పల్లి ప్రాంత ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, సురక్షితమైన, పర్యావరణ హితమైన ప్రయాణ సేవలు అందుబాటులోకి రానున్నాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాలకు సమ న్యాయం: నీలం మధు ముదిరాజ్


**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 27:** తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా అన్ని వర్గాలకూ సమ న్యాయం చేస్తోందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వీరనారి, బహుజన ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ వారసత్వాన్ని గౌరవిస్తూ, ఆమె మనవరాలు చిట్యాల శ్వేతను రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, నూతనంగా నియమితులైన మహిళా కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేత బుధవారం చిట్కుల్ లోని ఆయన కార్యాలయంలో నీలం మధు ముదిరాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి, మిఠాయి తినిపించి నీలం మధు ఘనంగా సత్కరించి అభినందించారు.



ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమకారులకు, అమరవీరుల కుటుంబాలకు, సాయుధ పోరాట యోధులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కొనియాడారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ కుటుంబానికి సముచిత స్థానం కల్పిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేడు చిట్యాల శ్వేతను మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించి తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని కొనియాడారు. ఇది బహుజన వర్గాలకు, ముఖ్యంగా రజక సామాజిక వర్గానికి దక్కిన గౌరవంగా నీలం మధు అభిప్రాయపడ్డారు. అనంతరం చిట్యాల శ్వేత మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యతాయుతమైన పదవిని అప్పగించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు చిట్యాల శ్వేత ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనను అభినందించిన నీలం మధు ముదిరాజ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ.. చాకలి ఐలమ్మ ఆశయాలకు అనుగుణంగా గతంలో చిట్కుల్ లో ఏర్పాటు చేసిన ఐలమ్మ కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆమె గుర్తుచేసుకున్నారు. రాష్ట్రంలో మహిళల భద్రత, హక్కుల పరిరక్షణకు వారి సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు.

# ఎన్టీఆర్ స్ఫూర్తితోనే శేరిలింగంపల్లి ప్రగతి

**రాజకీయాల్లో ఓనమాలు నేర్పిన ఆరాధ్యదైవం ఎన్టీఆర్**
**మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన మహానాయకుడు**
**తెలుగుజాతి ఉన్నంతవరకు ఆయన కీర్తి చిరస్థాయి**
**ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మధుర స్మృతులు గుర్తుచేసుకున్న ఆరికెపూడి గాంధీ**
**ఎన్టీఆర్ స్ఫూర్తితోనే ఎమ్మెల్యేగా ఎదిగానన్న అరికెపూడి గాంధీ**



**కూకట్ పల్లి, మే 27 (క్రైమ్ మిర్రర్) :**తెలుగుజాతి ఖ్యాతిని ఖండాంతరాలు దాటించిన విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు.. సంక్షేమానికి సరికొత్త నిర్వచనం చెబుతూ రాజకీయాల్లో నవశకానికి నాంది పలికిన యుగపురుషుడు నందమూరి తారక రామారావు. ఎన్టీఆర్ అంటే ఒక పేరు కాదు.. ప్రగతికి, పోరాటానికి ఒక సజీవ సాక్ష్యం. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆ మహానాయకుడితో తనకున్న అనుబంధాన్ని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరికెపూడి గాంధీ మీడియాతో పంచుకున్నారు. ఆయన స్ఫూర్తి, ఆశయాలే తన రాజకీయ ప్రస్థానానికి దిక్సూచి అంటూ ఆయన ప్రవేశపెట్టిన చారిత్రాత్మక సంస్కరణలను గాంధీ అత్యంత భావోద్వేగంతో గుర్తుచేసుకున్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని విశ్వవ్యాప్తం చేసిన వెండితెర ఇలవేల్పు నందమూరి తారక రామారావుతో తనకున్న ఆత్మీయ అనుబంధాన్ని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ నెమరువేసుకున్నారు. మే 28న ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని ఆయనకు ఘన నివాళులర్పించారు. రాజకీయాల్లో తనకు ఓనమాలు నేర్పిన ఆదర్శమూర్తి ఆయనేనని, ఆయన ఆశయాలు, విలువలే పునాదిగా నేడు శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో అగ్రగామిగా నిలుపుతున్నట్లు తెలిపారు. ఒక సామాన్య కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించి, నేడు మూడవసారి ఎమ్మెల్యేగా ప్రజాసేవలో ఉన్నానంటే దానికి ఎన్టీఆర్ ఇచ్చిన స్ఫూర్తి, ఆయనతో సాగిన మధుర క్షణాలే కారణమని వెల్లడించారు. రాముడు, కృష్ణుడు అంటే ఇలాగే ఉంటారనేలా కోట్లాది మంది హృదయాల్లో ముద్ర వేసుకున్న ఎన్టీఆర్ రూపం అజరామరమని కొనియాడారు. కేవలం వెండితెరకే పరిమితం కాకుండా, రాజకీయాల్లోకి ప్రవేశించి నిఖార్సయిన పేదల పక్షపాతిగా నిలిచారని స్పష్టం చేశారు. పేదవాడి ఆకలి తీర్చడమే పరమావధిగా రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి బృహత్తర సామాజిక పథకాన్ని ప్రవేశపెట్టిన మహోన్నతుడని శ్లాఘించారు. పరిపాలనా వికేంద్రీకరణకు అద్దం పడుతూ బ్రిటీష్ కాలం నాటి పాత తాలూకా వ్యవస్థను ధైర్యంగా రద్దు చేసి, మండల వ్యవస్థను తీసుకువచ్చిన ఘనత ఆ మహానాయకుడిదేనని గుర్తుచేశారు. దీనితో పాటుగా, సమాజంలో సగభాగమైన మహిళల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన మహాపురుషుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా ఆడపిల్లలకు సైతం వారసత్వ ఆస్తిలో సమాన హక్కు కల్పిస్తూ చారిత్రాత్మక చట్టాన్ని తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని ప్రశంసించారు. ఈ విప్లవాత్మక సంస్కరణల ద్వారా ప్రభుత్వ సేవలను నేరుగా గ్రామీణ ప్రజల చెంతకు చేర్చి, దేశవ్యాప్తంగా భారీ రాజకీయ, సామాజిక మార్పులకు నాంది పలికారని విశ్లేషించారు.

ఎన్టీఆర్ ఆశయాల వెల్లువలో ప్రభావితమై రాజకీయాల్లోకి వచ్చిన లక్షలాది మంది యువకుల్లో తాను ముందు వరుసలో ఉంటానని ఆరికెపూడి గాంధీ సగర్వంగా ప్రకటించారు. ఆ మహానుభావుడిని పలు దఫాలుగా ప్రత్యక్షంగా కలుసుకునే అరుదైన అదృష్టం తనకు దక్కిందని, ఆ తీపి గుర్తులు తన జీవితాంతం నిలిచిపోతాయని భావోద్వేగానికి లోనయ్యారు. అసలైన ప్రజా నాయకుడు ప్రజల మధ్య ఎలా ఉండాలి, వారి సమస్యలను ఎలా పరిష్కరించాలి అనే అత్యున్నత విలువలను ఎన్టీఆర్ ను చూసే నేర్చుకున్నట్లు చెప్పారు. ఆ మహానాయకుడి నీడన రాజకీయ పాఠాలు నేర్చుకోవడం, ఆయన అడుగుజాడల్లో నడవడం తన జీవితానికి దక్కిన అత్యంత అద్భుత వరంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రపంచవ్యాప్తంగా తెలుగు మాట్లాడే ఆఖరి వ్యక్తి ఉన్నంత వరకు ఎన్టీఆర్ కీర్తి, ఆయన ప్రతిష్ట అజరామరంగా వెలుగుతూనే ఉంటాయని స్పష్టం చేశారు. నాడు యువతలో ఆయన నింపిన చైతన్యం, నేర్పిన రాజకీయ విలువలను నేటికీ తూచా తప్పకుండా పాటిస్తున్నట్లు చెప్పారు. ఆయన ఆశయాల బలమే శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేసేందుకు తనకు కొండంత అండగా నిలుస్తోందని వివరించారు. ఎన్టీఆర్ జయంతి వేళ ఆయన చూపిన ప్రజా సంక్షేమ బాటలోనే పయనిస్తూ, నియోజకవర్గ సమగ్ర ప్రగతికి పునరంకితం అవుతామని ఉద్ఘాటించారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తున్నారు: మంత్రి వివేక్

**మందమర్రి, మే 27 (క్రైమ్ మిర్రర్)**విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మహిళల కోసం మరుగుదొడ్లు నిర్మించడంతో పాటు పాఠశాలల్లో బెంచీలు, బోర్‌వెల్లు ఏర్పాటు చేసి, ఉపాధ్యాయుల నియామకానికి సహకరిస్తున్నట్లు తెలిపారు. విద్య ప్రతి ఒక్కరి హక్కు అని, అది ఆలోచనా శక్తిని పెంపొందించి స్వేచ్ఛను కల్పిస్తుందని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భావజాలాన్ని గుర్తుచేశారు. చెన్నూరులో నిర్మిస్తున్న ఏటీసీ సెంటర్‌లో చదివే విద్యార్థులకు రూ. 2 వేల స్కాలర్‌షిప్ అందజేస్తామని వెల్లడించారు. ప్రతి విద్యార్థికి లక్ష్యం, క్రమశిక్షణ ఉండాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా విద్యార్థులు ఉన్నతంగా చదవాలని ఆకాంక్షించారు. ఇప్పటివరకు రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధిపై దృష్టి పెట్టామని, ఇకపై విద్య, వైద్య రంగాల అభివృద్ధికి మరింత ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో పిన్నింటి రఘునాథరెడ్డి, డీఈవో యాదయ్య, ఎంఈఓ రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**- సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనరసింహారెడ్డి**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి** రాష్ట్రంలో వీఓఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీనరసింహారెడ్డి డిమాండ్ చేశారు. కడ్తాల్ మండల కేంద్రంలో విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు (వీఓఏలు) చేపట్టిన ధర్నా కార్యక్రమానికి ఆయన బుధవారం హాజరై, వారికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా లక్ష్మీనరసింహారెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాల బలోపేతానికి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి వీఓఏలు ఎంతో శ్రమిస్తున్నారని కొనియాడారు. వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం ఆలస్యం చేయడం సరికాదన్నారు. వీఓఏల వేతనాలు 20,000 వరకు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, జిఓ నెం:58 కి సవరణలు చేయాలని మరియు గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వివోఏలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని, పరిష్కారమయ్యే వరకు పార్టీ తరపున మద్దతు కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారి డిమాండ్లను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు కవిత, మండల ప్రధాన కార్యదర్శి ప్రమీల,మండల జ్యోతి, వివోఏలు చంద్రశేఖర్, వినోద్, లావణ్య, వనిత, శైలజా, మండల పరిధిలోని వీఓఏలు, నాయకులు మాదారం గణేష్ గౌడ్ గుర్లకుంట రవి నాయక్, గురిగల్ల రామచంద్రయ్య, కోసిక యాదయ్య, ముస్లి మహేష్, సిద్దిగారి వెంకటేష్,మాధారం మహేష్ గౌడ్, గుడెపు మహేష్,జర్పుల పాండు నాయక్, రాజు తదితరులు ఉన్నారు.

# బోగస్ పెన్షన్లను తొలగిస్తాం

## - పెగడపల్లి ఎంపీడీవో ప్రేమ్ సాగర్



**క్రైమ్ మిర్రర్,పెగడపల్లి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో చాలావరకు బోగస్ పెన్షన్లు ఉన్నాయని పెన్షనర్ల వివరాల నిజనిర్ధారణ కోసం కేవైసీ ని చేపట్టింది. అయినప్పటికీ మండలం లోని కొన్ని గ్రామాల్లో గత కొంతకాలం గా తప్పుడు పెన్షన్లు పొందుతూ మళ్లీ కేవైసీ అప్డేట్ చేయించుకున్న వారి సమాచారాన్ని మండల ప్రజా పరిషత్ అధికారి దృష్టికి తీసుకెళ్లగా గ్రామంలో అటువంటి అనర్హులైన పెన్షన్ దారులను మళ్లీ గుర్తించాలని గ్రామ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేస్తామని అనర్హులైన పింఛన్ దారులను తొలగిస్తామని ఎంపీడీవో ప్రేమ్ సాగర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## బాధితునికి అండగా పాత్రికేయుడు నాగరాజు గౌడ్



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి** వెల్దండ మండలం కొట్ర గ్రామానికి చెందిన చలమల్ల రామస్వామి గౌడ్ ఇటీవలె జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో వైద్యులు రెండు కాళ్లు తొలగించారు. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న కొట్ర గ్రామానికి చెందిన పాత్రికేయుడు, న్యూట్రిషన్ వెల్ నెస్ కోచ్ నాగరాజు గౌడ్ మానవత్వాన్ని చాటుకున్నారు. బాధితుని పరిస్థితి తెలుసుకున్న నాగరాజు గౌడ్ పలువురు మానవతా వాదుల ఆర్థిక సహకారంతో బుధవారం రామస్వామి కి రూ .12 వేలు నగదు అందజేశారు. ఈ సాయాన్ని ఆదర్శంగా తీసుకొని మరింత మంది సాయం చేసేందుకు ముందుకు రావాలనే ఉద్దేశంతో సహకారం అందించినట్లు తెలిపారు. ఇందుకు సహకరించిన మండల గౌడ సంఘం అధ్యక్షుడు మట్ట వెంకటయ్య గౌడ్, మట్ట విష్ణు గౌడ్ ఆర్మీ, పోతేపల్లి జగన్ గౌడ్, మట్ట రఘు గౌడ్, మట్ట చంద్రకాంత్ గౌడ్, రాచూర్ మహేష్ గౌడ్, చెదురుపల్లి రామచందర్ గౌడ్, పోతేపల్లి ఆంచ కృష్ణ గౌడ్, చెర్కూర్ రామకృష్ణ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాస్టర్ కుమార్, నాగేష్ గౌడ్, భూషరాజు బాలస్వామి, రవీందర్ యాదవ్, అశోక్ గౌడ్, వెంకటయ్య గౌడ్, తిరుపతయ్య గౌడ్, యువరాజ్ గౌడ్, లక్ష్మోజి ఉన్నారు.

# గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి బక్రీద్ కు గోవుల కుర్బాని వద్దు హిందువుల మనో భావాలను గౌరవిద్దాం

**మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు మహమ్మద్ రహీంషరీఫ్**

**సంస్థాన్ నారాయణపురం, మే 27(క్రైమ్ మిర్రర్):**



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు మహమ్మద్ రహీం షరీఫ్ మాట్లాడుతూ గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. భారతదేశంలో గోవును కోట్లాదిమంది హిందువులు పవిత్రంగా భావిస్తారు మతసామరస్యాన్ని కాపాడేందుకు హిందువుల మనోభావాలను గౌరవిస్తూ బక్రీద్ బక్రీద్ పండుగ సందర్భంగా గోవులను కుర్బానిగా ఇవ్వకూడదని ముస్లిం మత పెద్దలు తీసుకున్న నిర్ణయం అభినందనీయం అని అన్నారు దేశంలో శాంతి వెల్లివిరియాలంటే అన్ని మతాల ప్రజలు ఒకరి మనోభావాలను మరొకరు గౌరవించుకోవాలి ఈ మేరకు ముస్లిం పెద్దల ముందడుగు వేయడం హర్షించదగ్గ విషయం అన్నారు.వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు అని అన్నారు గోసంరక్షణ కేవలం ఒక మతానికి సంబంధించిన అంశం కాదని భారతీయ సంస్కృతి వ్యవసాయ రంగానికి గోవు వెన్నెముక అని అన్నారు అందుకే గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని చట్టపరమైన రక్షణ కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## మానవత్వాన్ని చాటిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** మహేశ్వరం నియోజకవర్గంలోని ప్రశాంతి హిల్స్ డివిజన్ పరిధిలోని నంది హిల్స్‌లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి తిరిగి వస్తుండగా, రెండు కాళ్లు లేని ఓ యువతి కుటుంబ సభ్యులు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కలిసి అమ్మ మా పాపను ఒక్కసారి పలకరించండి అనగా వెంటనే స్పందించిన సబితా ఇంద్రారెడ్డి ఆ యువతి వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఆ యువతి అమ్మా నాకు ఒక ట్రై సైకిల్ ఇప్పించగలరా అని అభ్యర్థించగా, వెంటనే స్పందించిన సబితా ఇంద్రారెడ్డి వెంటనే అమ్మాయికి ట్రై సైకిల్ అందించాలని ఆదేశాలు జారీ చేశారు. వెంటనే ట్రై సైకిల్‌ను ఆ యువతి ఇంటికి చేరవేయడంతో ఆమె ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఆశ్చర్యంతో పాటు సంతోషంతో నిండిన ఆ యువతి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వం వెంటనే వడ్లు, మొక్కజొన్నలు కొనుగోలు చేయాలి

**- బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు దారమోని గణేష్**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి** రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలు రైతులను నట్టేట ముంచుతున్నాయి. రైతు పండించిన పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షాలు తీవ్ర నష్టాలకు గురిచేస్తున్నాయి. మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కల్వకుర్తి మండలం ఎలికట్ట గ్రామంలో కల్లాల్లో ఆరబోసిన వడ్లు మొక్కజొన్న, పూర్తిగా తడిసిపోయాయి. దీంతో రైతులకు తీవ్ర నష్టం వాటిలే ప్రమాదం నెలకొందని టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు దారముని గణేష్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు పండించిన వరి ధాన్యాన్ని సమయానికి కొనకపోవడం వడ్లను నింపుకోవడానికి కనీసం గన్ని బ్యాగులు (సంచులను) కూడా సమయానికి సరఫరా చేయకపోవడం చేత కల్లాలలో ఎండిన వడ్ల వర్షానికి కొట్టుకుపోతున్నాయని ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ ఒక్క గ్రామంలోనే సుమారు నాలుగు ఐదు టన్నుల ఒడ్లు వర్షం దాటికి తడిసి కాలువల వెంట కొట్టుకుపోవడం జరిగిందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా రైతుల దగ్గర కల్లాలలో వడ్లు కొనే పరిస్థితి లేకపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఇప్పటికీ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు. నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ హయాంలో రైతుల వద్దకే వచ్చి ఎప్పటికప్పుడు వడ్లను కొనుగోలు చేసి అదే రోజు రైతుల అకౌంట్లో వరి ధాన్యం డబ్బులు వేసిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానిదని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం పంటలు వేసుకునే ముందు రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాలో వేసి రైతు పెట్టుబడి సహాయం అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు దక్కుతుందని చెప్పారు. రైతు వ్యవసాయనికి 24 గంటల విద్యుత్తు సరఫరా చేసిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానిధి కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రోజు రైతులు రోడ్ల పై కొచ్చి తన రైతులు పడుతున్న ఇబ్బందులను గురించి గగ్గోలు పెడుతున్న కనీసం రైతు గోడును వినే పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం లేకపోవడం సిగ్గుచేటు. రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వనికి రైతులను ఆదుకోవాలని చిత్తశుద్ధి కనీసం లేకపోవడం బాధను కలిగిస్తుందని ధారమోని గణేష్ ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ యకల భీమయ్య, ఉపసర్పంచ్ కేశవులు ,గ్రామ అధ్యక్షుడు కంఠం రవి, యాకూబ్ మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## భాజపా ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాల సందర్శన

**క్రైమ్ మిర్రర్ వలిగొండ** :భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని టేకుల సోమవారం, మాందాపురం గ్రామాలలోని వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి విచ్చేసి వడ్ల కొనుగోలు కేంద్రాలలోని రైతులతో వడ్ల కొనుగోలులో జరిగే,జాప్యం,ఇబ్బందుల గురించి రైతుల ద్వారాతెలుసుకోవడం జరిగింది.తర్వాత సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి రైతులకు గన్ని బ్యాగుల కొరత, లారీల కొరత, మిల్లర్లతో వడ్ల తరుగు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం చివరి గింజ వరకు ఈ నెలాఖరి వరకు కొనుగోలు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల ముట్టడి చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, బందరపు రాములు కనతాల అశోక్ రెడ్డి, మంద నరసింహ, గంగాపురం లాలయ్య గౌడ్,మండల పదాధికారులు మందుల నాగరాజు, మందడి రంజిత్ రెడ్డి, గంగ దారి దయాకర్, బూతు అధ్యక్షులు నారి లింగస్వామి, లింగస్వామి వివిధ గ్రామాల కార్యకర్తలు, రైతులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిది పేదలపాలిట వరం

### సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, మే 27(క్రైమ్ మిర్రర్):** ఐ యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంజూరు చేశారు.ఈ చెక్కులు సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని సర్పంచ్ ఈ సందర్భంగా అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల లబ్ధిదారులు జనగాం వెంకటేష్ 39000/-, దాచేపల్లి కవిత 57000/-, సోమన బోయిన మంగమ్మ 24000/-, నీళ్ల లత 16500/-, వనమోని శివకుమార్ 32000/- ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మందుగుల బాలకృష్ణ, సూర పెల్లి వెంకటేష్, బల్గూరి శివ, పట్నం బాలకృష్ణ, కట్ల వనజ భాస్కరాచారి, మహమ్మద్ హలీమా యూసుఫ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలువేరు అంజయ్య, రాచకొండ రమేష్, బద్దుల మురళి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి పరీక్ష శిబిరం ఏర్పాటు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్దకపర్తి గ్రామంలో శ్రీమాతా ఐ కేర్ ఆర్టికల్స్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు పెద్ద కాపర్తి సర్పంచ్ కాటం వెంకటేశం కంటి పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఓర్సు సైదులు, వార్డు సభ్యులు మార్రి హరీష్ రెడ్డి, తెలుసూరి నరసింహ, గురు యాదయ్య తదితరులు పాల్గొన్నారు



### -ప్రభుత్వ వెంటనే చర్చలు జరపాలి

### -10 వరోజు సమ్మెకు

### సిపిఎం సిపిఐ పార్టీల మద్దతు



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:**వలిగొండ మండల సమాఖ్య కార్యాలయం ముందు మండల వివోఏలు 10 వ రోజు సమ్మెకుసిపిఎం సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో మద్దతు తెలిపివారిడిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వివోఏ లను సెర్ప్ ఉద్యోగులుగా వెంటనే గుర్తించాలని కనీస వేతనం 20 వేల రూపాయలు ఇవ్వాలని హెచ్ఆర్ పాలసీని ఏర్పాటు చేయాలని అర్హులైన వివోఏ లను సీసీలుగా గుర్తించాలని 20 లక్షల సాధారణ ఆరోగ్య భీమాను కల్పించాలని జీవో నెంబర్ 58 ని సవరించాలని ట్యాబ్ ను ఇచ్చి నెట్ సౌకర్యం కల్పించాలని వివోఏలకు ఐడి కార్డులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే స్పందించి వారి సమస్యల పరిష్కారం కోసం వారితో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్,ఐద్వా మండల అధ్యక్షురాలు కర్నాటి,మత్స్యారాణి,కార్యదర్శి బూడిద మనమ్మ, జిల్లా కమిటీ సభ్యులు శీలం ఇందిర,సిపిఎం నాయకులు కొందూరు సత్తయ్య, ఏటిల్లి నరసింహ,వివో ఏల మండల అధ్యక్షులు చెగూరి బాలమణి, కార్యదర్శి మద్దెల ఇందిర, బత్తిని పద్మ, గాదె లక్ష్మి,ఎడమ లావణ్య, కొత్త వాసవి,బండిగారి బాలమణి అన్నెపర్తి బిక్షపతి, కలకూరి నర్సింహా,మార్క జంగయ్య,మునుకుంట్ల వెంకులు వెంకటిగళ్ల శంకరయ్య ు పాల్గొన్నారు.

### 500 కేజీల బెల్లం, 50 కేజీల పట్టిక స్వాధీనం – ఇద్దరిపై కేసు నమోదు

**క్రైమ్ మిర్రర్ పాలేరు (మే 27):** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి పరిధిలో ప్రొహిబిషన్ ఒ ఎక్సైజ్ అధికారులు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో అక్రమంగా బెల్లం రవాణా చేస్తున్న వాహనాన్ని పట్టుకుని భారీగా ముడి పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారంతో ముదిగొండ మండలం వల్లభి గ్రామం వద్ద ఎక్సైజ్ అధికారులు తనిఖీలు చేపట్టగా, గుంటూరు ప్రాంతం నుండి మహబూబాబాద్ జిల్లా పరిసర తండాలకు నాటుసారా తయారీ కోసం తరలిస్తున్న 500 కేజీల బెల్లం, 50 కేజీల పట్టికను గుర్తించారు. వీటితో పాటు నేరానికి ఉపయోగించిన రెండు సెల్‌ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మహబూబాబాద్ జిల్లాకు చెందిన కర్లపాటి స్వామి (డ్రైవర్), కొండాపురం గ్రామానికి చెందిన ఎస్. యాకూబ్ పాషాలను నిందితులుగా గుర్తించి కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రాథమిక విచారణలో నిందితులు గుంటూరు ప్రాంతం నుండి బెల్లం, పట్టిక కొనుగోలు చేసి మహబూబాబాద్ జిల్లా పరిసర తండాల్లో నాటుసారా తయారీదారులకు సరఫరా చేసేందుకు తరలిస్తున్నట్లు వెల్లడైందన్నారు. ఈ వ్యవహారంలో భాగమైన ఇతర వ్యక్తులు,




సరఫరాదారులు, కొనుగోలుదారుల వివరాలపై కూడా దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు.ఐఈ దాడుల్లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుంకరి రమేష్ పర్యవేక్షణలో సబ్ ఇన్‌స్పెక్టర్ టి. లతతో పాటు సిబ్బంది ముత్తయ్య, ప్రవీణ్, శ్రావణ్, చిరంజీవి, మల్లికార్జున్ పాల్గొన్నారు. అక్రమ నాటుసారా తయారీకి అవసరమైన ముడి పదార్థాల రవాణా, సరఫరాపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు.

## సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక చొరవతోనే చెరువుల అభివృద్ధి : రామిడి రాంరెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధి కోసం మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీసుకుంటున్న ప్రత్యేక చొరవ వల్లే బడంగ్పేట్ సర్కిల్ పరిధిలోని అల్మాస్‌గూడ పోచమ్మ కుంట చెరువు అభివృద్ధి పనులకు తిరిగి నిధులు మంజూరు అయ్యాయని బడంగ్పేట్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ పోచమ్మ కుంట అభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబు 70 లక్షలు ఎప్పుడు మంజూరు చేశారో కాంగ్రెస్ నాయకులు ఆధారాలతో ప్రజలకు చెప్పాలి. రెండున్నర సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ నాయకులు ఒక్క రూపాయి అయినా నిధులు తీసుకొచ్చారా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డి 2021లో పోచమ్మ కుంట, కోమటికుంట బండ అభివృద్ధి కోసం 2 కోట్ల నిధులు మంజూరు చేయించారని గుర్తు చేశారు. అనంతరం 2022లో కోమటికుంటకు 2 కోట్లు, పోచమ్మ కుంటకు 2 కోట్లు, సుధమనుకుంటకు 2 కోట్లు, గుర్రంగూడ యంకమ్మకుంటకు 50 లక్షల నిధులు మంజూరు అయిన విషయాన్ని ప్రస్తావించారు. 2023 ఎన్నికల కారణంగా పనుల్లో కొంత ఆలస్యం జరిగిన మాట వాస్తవమేనని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏడాది పాటు పనులు నిలిచిపోయాయని తెలిపారు. ఆ సమయంలో కాంగ్రెస్ నాయకులు ఎందుకు నిధులు తీసుకురాలేకపోయారని ప్రశ్నించారు. గత సంవత్సరం మార్చి10న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని హెచ్ఎండిఏ కమిషనర్‌కు లేఖ రాశారని, ఆ లేఖ ఆధారంగానే హెచ్ఎండిఏ అధికారులు బడంగ్పేట్ కార్పొరేషన్‌ను నిధుల విషయమై వివరాలు కోరినట్లు తెలిపారు. అనంతరం హెచ్ఎండిఏ నుంచి కార్పొరేషన్‌కు లేఖ వెళ్లిందని, అప్పటి కమిషనర్ సరస్వతి 2025 జూన్ నాటికి 60 శాతం పనులు పూర్తయ్యాయని, మిగతా నిధులతో మిగిలిన పనులు పూర్తి చేయాల్సిన అవసరం ఉందని తిరిగి హెచ్ఎండిఏకు నివేదిక పంపినట్లు వివరించారు. కేవలం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చొరవ వల్లే పోచమ్మ కుంటకు నిధులు విడుదలై, వీధి దీపాలు, గ్రిల్స్ ఏర్పాటు వంటి అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేకే కాంగ్రెస్ నాయకులు అనవసర ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. సబితా ఇంద్రారెడ్డి ఎప్పుడూ స్వలాభం కోసం కాకుండా ప్రజల అభివృద్ధి కోసం మాత్రమే పని చేస్తారని, ఆమెపై అనవసర వ్యాఖ్యలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. అలాగే మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబును కలిసి స్థానిక సమస్యలను వివరించి పరిష్కారం కోరారని, మంత్రి సానుకూలంగా స్పందించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ భీమిడి జంగారెడ్డి, నాయకుడు గట్టు మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదం.



**ఎల్బీనగర్ మే 27 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి** నిన్న బుధవారం తెల్లవారుజామున ఉదయం 4.00 గంటలకు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదం సంభవించింది, వెంటనే హయత్ నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ తన సిబ్బందితో వెళ్లి పర్యవేక్షించారు. నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం నిత్యవసర సరుకులతో నిండిన ఆర్.జె 10 జి.ఎ 8723 నంబరు గల ఒక లారీ మెడ్చల్ నుండి ఆటో నగర్ వైపు వెళ్తోంది. ఆ వాహనం కెప్టెన్ కుక్ సమీపానికి చేరుకున్నప్పుడు, లారీ టైరు పగిలిపోయింది. దీనివల్ల డ్రైవర్ వాహనాన్ని నియంత్రించ లేకపోవడంతో వాహనం రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టింది. ఇంతలో, టి.జి 07 డబ్ల్యూ 2459 నంబరు గల మరో టిప్పర్ లారీ వెనుక నుండి వచ్చి, పైన పేర్కొన్న లారీని వెనుక నుండి ఢీకొట్టింది. ఈ ధాటికి, నవీన్ అనే డ్రైవర్ గాయపడి లారీ క్యాబిన్‌లో ఇరుక్కుపోయాడు. స్థానికుల సహాయంతో డ్రైవర్ ను కాపాడి హుటాహుటిన హాస్పిటల్ కు హయత్ నగర్ పోలీసులు తరలించారు.

## కష్టానికి ఫలితం..ఎస్సైగా ఎదిగిన సంపత్

**– పట్టుదలతో సాధించిన విజయం..అభినందనల వెల్లువ**



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి** మండల యాదవ సంఘం గౌరవ అధ్యక్షుడు, సీనియర్ పాత్రికేయుడు, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు కాట్రేవుల లచయ్య యాదవ్ అల్లుడు గంద్రకోట సంపత్ యాదవ్ ఎస్సైగా ఎంపిక కావడంతో ఆయనతో పాటు స్రవంతి దంపతులను బుధవారం రాపల్లికోట యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గడ్చిరోలి జిల్లా సిరోంచా తాలూకా జానం పల్లె గ్రామానికి చెందిన గంద్రకోట సంపత్ గత 14 సంవత్సరాలుగా పోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ ఇటీవల నిర్వహించిన ఎస్సై పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎస్సైగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం రాపల్లికోట గ్రామానికి తన అత్తమామలను కలవడానికి వచ్చిన సంపత్ దంపతులకు రాపల్లికోట యాదవ సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. అనంతరం యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ సంపత్ మరెన్నో విజయాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు పంచక మల్లేష్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు కాటమెన రాజయ్య, గ్రామ సర్పంచ్ కల్లా గట్టయ్య, యాదవ సంఘం నాయకులు, బంధుమిత్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మేడి ప్లేస్ ఫార్మసీని ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం



**క్రైమ్ మిర్రర్ వలిగొండ** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో బత్తిని పద్మ సత్యనారాయణ గౌడ్ నూతనంగా ఏర్పాటు చేసిన మేడి ప్లేస్ ఫార్మసీ ను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన ఔషధాలుఅందుబాటు ధరల్లో అందించడం ఎంతో అవసరమని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు,మెడికల్ సదుపాయాలు పెరగడం సంతోషకరమని అన్నారు. బత్తిని పద్మ సత్యనారాయణ కుటుంబ సభ్యులు, స్థానిక,ప్రజాప్రతి నిధులు,నాయకులు, వ్యాపారవేత్తలు, అభిమానులు పట్టణ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

## ఎంపీడీవో గాలి యాదయ్య



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి** ప్రతి ఒక్కరూ మహిళ, బాలికల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కల్వకుర్తి ఎంపీడీవో గాలి యాదయ్య పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యక్రమంలో భాగంగా బుధవారం కల్వకుర్తి ఎంపీడీవో కార్యాలయంలో మహిళ వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి ఎంపీడీవో గాలి యాదయ్య హాజరయ్యారు. అంగన్వాడి టీచర్స్ ఏర్పాటుచేసిన పౌష్టికాహార స్టాల్స్ ను సందర్శించి బాలికల, మహిళా చట్టాలను గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలని సూచించారు. అంగన్వాడీ టీచర్లు గ్రామంలో ప్రతి ఒక్కరికి తొలి ఉపాధ్యాయులు అని వారి సేవలను కొనియాడారు. సిడిపిఓ భాగ్యమ్మ మాట్లాడుతూ.. మహిళా వేధింపులపై చట్టాలు ఉన్నాయని మహిళలకు ఎవరికైనా సమస్యలు ఉన్న, పని చేసే చోట లైంగిక వేధింపులకు గురికాకుండా ఈ చట్టం ద్వారా మహిళలకు రక్షణ కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఫోక్సో చట్టం బాలబాలికల కొరకు ఉన్నదని ఎవరైనా బాలికలను వేధించిన గాని వీరిపై ఫోక్సో చట్టం ద్వారా రక్షణ కల్పించవచ్చని వివరించారు. అలాగే పోష్ చట్టం ద్వారా మహిళలు లైంగిక వేధింపులకు గురికాకుండా ఈ చట్టం ద్వారా రక్షణ కలుగుతుందని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో ప్రభుత్వ ఆదేశానుసారం పనిచేసే చోట ఇంటర్నల్ కమిటీలు ఏర్పాటు చేయడం వల్ల పనిచేసే చోట అక్కడ పనిచేసే మహిళలు లైంగిక వేధింపులకు గురికాకుండా వారు ఆత్మవిశ్వాసంతో గౌరవంతో బ్రతక గలుగుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ వనజ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ మల్లేష్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం జంగిటి మధుబాబు, చైల్డ్ హెల్ప్ లైన్ మల్లీశ్వరి, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# పల్లె వెలుగు బస్సును పునఃప్రారంభించాలి

## మంత్రి వివేక్‌కు యూత్ కాంగ్రెస్ నేత వినతి



**చెన్నూరు, మే 27 (క్రైమ్ మిర్రర్)** గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయినమంచిర్యాల–చెన్నూరు 'పల్లె వెలుగు' బస్ సర్వీసును వెంటనే పునఃప్రారంభించాలని కోరుతూ యూత్ కాంగ్రెస్ చెన్నూర్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఇలియాజుద్దీన్ రాష్ట్ర మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెన్నూరు నియోజకవర్గ పరిధిలోని గ్రామీణ ప్రజలు ప్రతిరోజూ విద్యా, వైద్య, ఉద్యోగ అవసరాల కోసం రవాణా సౌకర్యాలపైనే ఆధార పడుతున్నారని పేర్కొన్నారు. మంచిర్యాల నుంచి నర్వా, జైపూర్, పెగడపల్లి, గంగిపెల్లి, బేజాల, షెట్టపల్లి, మద్దులపల్లి, నర్సింగాపూర్, కుందారం, ఎల్కంటి క్రాసింగ్, వెలాల, గోపాలపూర్, పౌనూర్, శివ్వారం మీదుగా చెన్నూరు వరకు గతంలో నడిచిన బస్సు సర్వీసును తిరిగి ప్రారంభించాలన్నారు. ఉదయం చెన్నూరు నుంచి మంచిర్యాలకు,సాయంత్రం మంచిర్యాల నుంచి చెన్నూరుకు ఈ పల్లెవెలుగు బస్సు నడిపితే వేలాది మంది గ్రామీణులకు, విద్యార్థులకు, వృద్ధులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ వినతిపై మంత్రి సానుకూలంగా స్పందించి, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత డిపో మేనేజర్‌కు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్య ఇస్తోందని, రవాణా ఇబ్బందులు తొలగే వరకు తమ వంతు కృషి చేస్తామని ఇలియాజుద్దీన్ తెలిపారు.

# చౌటుప్పల్ లో బీసీ హాస్టల్ ను త్వరగా ప్రారంభించాలి

## -ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శిలు దాసరి ప్రకాష్, తిగుళ్ళ శ్రీనివాస్



**చౌటుప్పల్, మే 27,క్రైమ్ మిర్రర్ :** ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో బీసీ హాస్టల్ ను పునరుద్ధరించాలని ఇన్చార్జ్ ఆర్డిఓకి బుధవారం ఎస్ఎఫ్ఐ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్, తిగుళ్ళ శ్రీనివాస్ లు మాట్లాడుతూ.. గతంలో చౌటుప్పల్ మండలంలో బీసీ హాస్టల్ ఉండేదని దానిని మూసివేయడంతో విద్యార్థులకు నష్టం జరిగిందని తెలిపారు. తిరిగి బీసీ హాస్టల్ పునరుద్ధరించాలని చేయాలని డిమాండ్ చేశారు.వచ్చే విద్యా సంవత్సరం కొద్దిరోజుల్లో ప్రారంభం కావస్తున్న చౌటుప్పల్ మండలంలో బీసీ హాస్టల్ ను ప్రారంభించకుండా అధికారులు నిర్లక్ష్యం వహించడం సరికాదని వారు అన్నారు.బడుగు,బలహీన వర్గాల పిల్లలు చదువుకునే బీసీ గురుకులం లేకపోవడంతో విద్యార్థులు చదువుకు దూరమవుతూ బాల కార్మికులు గా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చౌటుప్పల్ మండలంలో బీసీ హాస్టల్ ను పునరుద్ధరణ చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందన్నారు. గ్రామాల నుంచి వచ్చే పేద విద్యార్థులు చౌటుప్పల్ మండలంలో బీసీ హాస్టల్ లేకపోవడంతో తల్లితండ్రులు లేని విద్యార్థులు చదువుకోవాలంటే విద్యకు దూరమయ్యే పరిస్థితిలో ఉన్నారన్నారు.బీసీ హాస్టల్ ఏర్పాటు చేయడం వల్ల అలాంటి విద్యార్థులు చదువుకునే పరిస్థితి ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు శీను,శివ పాల్గొన్నారు.



## రైతుల కళ్ళల్లో ఆనందమే నా ఆనందం

ఎమ్మెల్యే కుంభం

క్రైమ్ మిర్రర్ వలిగొండ :రైతుల కళ్ళల్లో ఆనందమే నా ఆనందమని ఎట్టి పరిస్థితుల్లో రైతులకు ఇబ్బంది కలగ కూడదని ప్రతి ధాన్యం గింజ కొంటామని ఈసారి కొంత పంట దిగుబడి ఎక్కువ రావడం వలన రైస్ మిల్లుల వద్ద హమాలీల కొరత లారీల కొరత  వలన కొంత ఇబ్బంది కలిగిన ప్రతి రైతు పండించిన పంటను చివరి గింజ వరకు కొంటామని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం వలిగొండ మండల పరిధిలోని ఏదుళ్ళగూడెం వరి ధాన్యం సెంటర్లో ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ రైతులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు.వారి వెంట చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి వలిగొండ తహసిల్దార్ దశరథ్ వలిగొండ ఎస్సై యుగంధర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ వివిధ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నిస్తే కేసులా..

### బాల్క సుమన్‌పై చర్యలను ఖండించిన బాపు నాయక్

చెన్నూర్, మే 27 (క్రైమ్ మిర్రర్) రైతుల పక్షాన పోరాటం చేస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారని కోటపల్లి మండల బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి బాపు నాయక్ ఆరోపించారు.



చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే, బాల్క సుమన్ పై నమోదైన కేసులను ఆయన తీవ్రంగా ఖండించారు. “బీఆర్ఎస్ పార్టీ అంటే ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుడుతోంది. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న మా నాయకులను లక్ష్యంగా చేసుకుని అక్రమ కేసులు నమోదు చేస్తున్నారు” అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మాటలకు, చేతలకు పొంతన లేదని విమర్శించారు.ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతులను నొక్కివేయడం సరైంది కాదని, ఫేక్ వీడియోలు సృష్టించడం, అనుచిత ప్రచారం చేయడం డైవర్షన్ రాజకీయాల్లో భాగమని ఆరోపించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రభుత్వ అవినీతిని ప్రజల ముందుకు తీసుకువస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని పేర్కొన్నారు

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన భాస్కర్ కుటుంబానికి ఆర్థిక సాయం

### రూ. 10 వేల నగదు అందజేసిన సిరి ఫౌండేషన్

రామకృష్ణాపూర్, మే 27 (క్రైమ్ మిర్రర్) స్థానిక 18వ వార్డుకు చెందిన జనగాం భాస్కర్ (32) ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో అకస్మాత్తుగా మరణించడం పట్ల సిరి ఫౌండేషన్ సభ్యులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.మంచిర్యాలలోని ఒక మొబైల్ షాపులో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న భాస్కర్ మృతితో ఆయన భార్య, ఇద్దరు చిన్న పిల్లలు దిక్కులేని వారు అయ్యారు.తీవ్ర శోకసంద్రంలో ఉన్న ఆ పేద కుటుంబాన్ని ఆదుకోవాలని భాస్కర్ పనిచేసిన మొబైల్ షాప్ యాజమాన్యం సిరి ఫౌండేషన్ సంస్థను ఆశ్రయించింది. దీనిపై తక్షణమే స్పందించిన ఫౌండేషన్ ప్రతినిధులు దాతల సహకారంతో రూ. 10,000 ఆర్థిక సహాయాన్ని సేకరించారు. బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, సేకరించిన నగదును వారికి అందజేసి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సరిగమల తిరుపతి, అధ్యక్షుడు కడగొండ సాయి కుమార్, సభ్యులు ఉప్పు శేఖర్, సచిన్, నవీన్, రామ్, బీఆర్ఎస్ యూత్ నాయకులు రామిడి లక్ష్మీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.



### - కొనుగోలు కేంద్రాల్లో వరి గుట్టలు.. ఎదురుచూపుల్లో అన్నదాతలు
### - 45 రోజులుగా నిలిచిన ధాన్యం తరలింపు
### - లారీల కొరతతో రైతుల ఆవేదన.. ప్రైవేట్ కొనుగోళ్లపై ఆరోపణలు

క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల ఇబ్బందులు రోజురోజుకు తీవ్రరూపం దాలుస్తున్నాయి. గత 45 రోజులుగా లారీల కొరత కారణంగా కొనుగోలు ప్రక్రియ పూర్తిగా నిలిచిపోవడంతో అన్నదాతలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వానలు పడే సూచనలు, ఎండ తీవ్రత, ధాన్యం తడిసిపోవడం వంటి సమస్యల మధ్య రైతులు కొనుగోలు కేంద్రాల వద్దే కాపలా కాస్తూ రోజుల తరబడి వేచిచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. తమ కష్టానికి ఫలితం దక్కకపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు లారీ ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లను సంప్రదించినా స్పందన లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. మరోవైపు సంబంధిత అధికారులను పలుమార్లు కలిసి సమస్యను వివరించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని రైతులు మండిపడుతున్నారు. అధికారులు కూడా కాంట్రాక్టర్లకు వత్తాసు పలుకుతున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. దీంతో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల నిర్వహణపై రైతుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఇదే



పరిస్థితిని ఆసరాగా చేసుకుని కొందరు దళారులు గ్రామాల్లో ప్రైవేట్‌గా ధాన్యం కొనుగోలు చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అమాయక రైతుల వద్ద నుంచి తక్కువ ధరకు వడ్లు కొనుగోలు చేసి, వాటినే తిరిగి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అధిక ధరకు విక్రయిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. దళారుల చేతిలో చిన్న, సన్నకారు రైతులు మోసపోతుండగా, వారి ధాన్యం మాత్రం కొనుగోలు కేంద్రాల్లోనే పేరుకుపోయి మగ్గిపోతోందని రైతులు వాపోతున్నారు. మరోవైపు ప్రైవేట్‌గా కొనుగోలు చేసిన ధాన్యాన్ని మాత్రం మిల్లర్లకు వెంటనే తరలిస్తున్నారని, నిజమైన రైతుల ధాన్యానికి మాత్రం రవాణా సదుపాయం కల్పించడం లేదని ఆరోపించారు. ఈ వ్యవస్థ మొత్తం దళారుల చేతుల్లోకి వెళ్లిపోయిందని, రైతుల ప్రయోజనాలను పూర్తిగా విస్మరిస్తున్నారని మండిపడ్డారు. స్థానిక మంత్రి శ్రీధర్ బాబు, సంబంధిత అధికారులు ఇంటి వరకు ఈ అంశంపై స్పందించకపోవడం పట్ల ప్రతిపక్ష నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రైతుల తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలు, రాస్తారోకోలు, ధర్నాలు చేపడతామని రైతు నాయకులు హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాల్లో నిలిచిపోయిన ధాన్యాన్ని తరలించేలా చర్యలు తీసుకోవాలని, లారీల కొరత సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సూరారం గ్రామ మాజీ సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్‌తో పాటు పలువురు గ్రామ రైతులు పాల్గొని తమ సమస్యలను వెల్లడించారు.

## కూకట్‌పల్లిలో దారుణ హత్య... గంటల వ్యవధిలోనే కేసు ఛేదన... నిందితుడి అరెస్ట్

### కూకట్‌పల్లి పోలీసుల వేగవంతమైన దర్యాప్తు

కూకట్‌పల్లి, మే 27 (క్రైమ్ మిర్రర్) :కూకట్‌పల్లి పోలీసులు అత్యంత చాకచక్యంగా, వేగంగా ఛేదించి కొద్ది గంటల్లోనే నిందితుడిని అరెస్ట్ చేశారు. సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక ఆధారాలు, ప్రత్యక్ష సాక్షుల సమాచారంతో పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని కేసును త్వరితగతిన పరిష్కరించారు. వివరాల్లోకి వెళితే.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన జంషెద్ అహ్మద్ ప్రస్తుతం కూకట్‌పల్లి రాజీవ్ గాంధీ నగర్‌లో నివాసం ఉంటూ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. అతడు తనతో కలిసి ఉంటున్న బీహార్ రాష్ట్రానికి చెందిన ముకేష్ కుమార్ ఝాతో కలిసి ట్రాన్స్‌ఫార్మర్ తయారీ కంపెనీలో పనిచేస్తున్నాడు. మంగళవారం రాత్రి ప్రశాంత్ నగర్‌లో ఇద్దరూ కలిసి మద్యం సేవిస్తున్న సమయంలో డబ్బుల లావాదేవీల విషయంలో తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. మాటామాటా పెరిగి ఘర్షణకు దారితీయడంతో ఆగ్రహానికి లోనైన జంషెద్ అహ్మద్ అక్కడే ఉన్న కిచెన్ కత్తిని తీసుకొని ముకేష్ కుమార్ ఝా ఛాతిలో పొడిచాడు. తీవ్ర రక్తస్రావంతో ముకేష్ అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు. సమాచారం



అందుకున్న వెంటనే కూకట్‌పల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని ఆధారాలు సేకరించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సంఘటనా స్థల పరిసర ప్రాంతాల సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించడం, ప్రత్యక్ష సాక్షులను విచారించడం, సాంకేతిక ఆధారాలను సేకరించడం ద్వారా నిందితుడి ప్రమేయాన్ని నిర్ధారించారు. తదుపరి ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపిన పోలీసులు వేగంగా గాలింపు చర్యలు చేపట్టి నిందితుడు జంషెద్ అహ్మద్‌ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతడు నేరాన్ని ఒప్పుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయస్థానంలో రిమాండ్ నిమిత్తం హాజరు పరుస్తున్నారు.

## నేరేడుచర్ల లో ముమ్మరంగా వాహన తనిఖీలు

### అక్రమ రవాణా నిరోధం కోసం పోలీసు చర్యలు
### పశువులను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు
### నేరేడుచర్ల మండల ఎస్ఐ సైదిరెడ్డి

క్రైమ్ మిర్రర్, హుజూర్ నగర్ (నేరేడుచర్ల) నేరేడుచర్ల మండలంలో బుదవారం స్థానిక పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించడం లక్ష్యంగా భద్రత కల్పించడం లక్ష్యంగా, బక్రీద్ పండుగ సందర్భంగా గోవులు, పశువుల అక్రమ రవాణా నిరోధం లో భాగంగా ఎస్పి నరసింహ ఆదేశాల మేరకు నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ పరిధి, చిల్లపల్లి బ్రిడ్జ్ వద్ద పోలీసు కట్టడి ముట్టడి, నాకాబంది కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎస్ఐ సైది రెడ్డి తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పోలీసు సేవలు అందిస్తున్నామని,అక్రమ రవాణా అసాంఘిక కార్యకలాపాలు అనుమానిత వ్యక్తుల కదలికుల నిర్మూలన లక్ష్యంగా కట్టడి ముట్టడి కార్యక్రమం నిర్వహించి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేశామని అన్నారు.ఈ తనిఖీల్లో భాగంగ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి, పశువులు, గోవుల అక్రమ రవాణా పై నిఘా ఉంచాం, పేలుడు సామాగ్రి, మారణాయుధాలు తరలింపు ఏమైనా జరుగుతుందా అని పరిశీలించడం జరిగిందని, గంజాయి లాంటివి ఏమైనా తరలిస్తున్నారా అనేది పరిశీలిండం , గంజాయి రవాణా చేసిన వ్యక్తులు మళ్లీ సంచరిస్తున్నారా అనేది నిఘా పెట్టాం అన్నారు .గూడ్స్ వాహనాల్లో ప్రయాణికులను ఎక్కించవద్దు అని సుచించాం అన్నారు. ఈ తనిఖీ లో సిబ్బంది పాల్గొన్నారు.



# తడిచిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి

**బిఆర్ఎస్ పార్టీ నాయకుల డిమాండ్**

**అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాలలో**

**తడిసి ముద్దైన వరి ధాన్యం**



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని పరిగి నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కల్లాలలో ఉన్న వరి ధాన్యం ప్రభుత్వం ఎప్పుడు కొనుగోలు చేస్తుందోనని రైతులు ఎదురుచూస్తున్నారని, నామమాత్రానికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వరి ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. వరి ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా గత రాత్రి పరిగి లో పడిన బారి వర్షం వల్ల చాలా ధాన్యం తడిసిపోయిందని ఇకనైనా రైతుల పరిస్థితిని అర్థం చేసుకొని యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలియజేశారు. బుధవారం తడిచిన ధాన్యాన్ని పరిశీలించిన నాయకులు మాట్లాడుతూ ప్రస్తుత ఎమ్మెల్యే అధికారులు ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని బయటకు చెబుతున్న పరిగిలో ఇప్పటివరకు కేవలం 10 శాతం మాత్రమే కొనుగోలు చేశారని,కొనుగోలు సెంటర్లు కేవలం ప్రారంభోత్సవాలకు మాత్రమే పరిమితం అయ్యాయని వారు ఎద్దేవ చేశారు.ఇప్పటివరకు ప్రభుత్వం కొనుగోలు చేసిన వరి ధాన్యం వివరాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.ఇకనైనా ప్రభుత్వం కళ్లు తెరిచి రైతుల వద్ద వెంటనే తడిచిన ధాన్యంతో సహా పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాటం చేస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ముకుంద అశోక్,మాజీ ఎంపీపీ కరణం అరవింద్ రావు, మున్సిపల్ కౌన్సిలర్ రవి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## రైతు సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:**చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు.రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న తమ సంఘం లో రైతులు స్వచ్ఛందంగా చేరుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అరూరి శ్రీను, మండల నాయకులు సుర్కంటి మోహన్ రెడ్డి, పంది నరేష్ ,నెలికంటి నర్సింహ్,వెల్లాల బసువయ్య,కందాటి యాదిరెడ్డి,మంకాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ డివిజన్ పరిధిలోని ఎస్ఎల్ఎన్ఎస్ కాలనీలో 11 లక్షల 65 వేల వ్యయంతో, 110 మీటర్ల పొడవుతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కట్టుబడి ఉన్నాము. చేపడుతున్న పనులను నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు.

# బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన






**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్)**పాలేరు వాగుపై గుండ్ల సింగారం వద్ద శిథిలావస్థలో ఉన్న బ్రిడ్జిని తొలగించి నూతన బ్రిడ్జి నిర్మాణానికి బుధవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని బ్రిడ్జి నిర్మాణానికి 13కోట్లతో నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. నిర్మాణ పనులను నాణ్యతతో,నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈనాటి కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పిఏసిఎస్ చైర్పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, మండల నాయకులు ఎలిమినేటి కృష్ణ ప్రశాంత్,పసుల అశోక్ యాదవ్, నకెరకంటి వెంకన్న, సర్పంచ్ లు జటంగి సరిత, మహేశ్వరం మల్లికార్జున్, ఎంపిడిఓ సునీత అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

**చౌటుప్పల్, మే 27,క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, కొయ్యలగూడెం గ్రామ పరిధిలో జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం పాలైన సంఘటన చోటుచేసుకుంది. చౌటుప్పల్ సిఐ మన్మథకుమార్ తెలిపిన వివరాలు ప్రకారం..బద్య తండా, చివ్వేంల మండలం,సూర్యాపేట జిల్లా కు చెందిన బానోతు మల్లేష్ (35)అను అతను ఎర్టిగా కార్ నెంబర్ టీజీ 26టీ 1119 గల కారును కిరాయికి నడుపుతున్నట్లు తెలిపారు.ఈ క్రమంలో ప్యాసింజర్ లను కారులో జూబ్లీహిల్స్, హైదరాబాద్ లో డ్రాప్ చేసి తిరిగి సూర్యాపేట వెళు తుండగా మార్గమధ్యలో మండల పరిధి కోయలగూడెం బ్రిడ్జి వద్ద ఎన్ హెచ్ 65 రోడ్డుపై డీసీఎం నెంబర్ ఏపీ 24 టీజీ 1529 నెంబర్ గల వాహనం మరమ్మతుకు వచ్చి రోడ్డుపై ఎటువంటి సిగ్నల్ ఆపారు.అట్టి ఆగి ఉన్న డీసీఎంకు సుమారు సాయంత్రం 6 గంటల సమయంలో ఎర్టిగా కారు ఆయన డీసీఎం వాహనాన్ని వెనుక నుండి ఢీకొనగా కారులోని బానోత్ మల్లేష్ అక్కడికక్కడే మృతి చెందినట్లు సిఐ తెలిపారు.అట్టి మృతదేహాన్ని వెంటనే చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి,పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.




**-గ్రామీణ యువతకు ఉచితంగా నైపుణ్య శిక్షణ**

**-చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్**

**-స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ చైర్మన్ డాక్టర్ ఎన్ కిషోర్ రెడ్డి**



**చౌటుప్పల్,మే 27,క్రైమ్ మిర్రర్ :** గ్రామీణ యువత స్వయం సమృద్ధి సాధించేందుకు నైపుణ్య శిక్షణ ఉచితంగా అందిస్తున్నామని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ చైర్మన్ డాక్టర్ ఎన్ కిషోర్ రెడ్డి తెలిపారు.చౌటుప్పల్ లో స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సౌజన్యంతో నిర్వహిస్తున్న టైలరింగ్ అండ్ ఎంబ్రాయిడరీ శిక్షణ కేంద్రంలో ఉచిత శిక్షణ పొందిన మహిళలకు స్థానిక పురపాలక చైర్ పర్సన్ మోగదాల పావని తో కలిసి సర్టిఫికెట్లను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ... 1995లో అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు దూర దృష్టితో గ్రామీణ యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని జలాల్పురం గ్రామంలో స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థను 100 ఎకరాల విస్తీర్ణంలో ప్రారంభించారని తెలిపారు. ఈ సంస్థలో 18 రకాల వృత్తి విద్య కోర్సులలో ఉచితంగా శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. 400 మందికి హాస్టల్ సౌకర్యం కూడా ఉందని తెలిపారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలంటే మంచి విద్యా అవసరం అన్నారు. మహిళలు కూడా స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందినట్లయితే వారికి కుటుంబంలో గౌరవం ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. అనంతరం చౌటుప్పల్ పురపాలిక చైర్ పర్సన్ మోగుదల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. తాను కూడా స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో కంప్యూటర్ కోర్సులో శిక్షణ పొందానని తెలిపారు. టైలరింగ్ ఎంబ్రాయిడరీ శిక్షణ పొందిన మహిళలు ఈ వృత్తి ద్వారా ఆర్థికంగా శక్తివంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ లైన్స్ క్లబ్ ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తిరందాసు జగన్నాథ్,లయన్స్ జోనల్ చైర్మన్ పోలోజు శ్రీనివాసాచారి, కార్యదర్శి అతహర్ పాషా, కోశాధికారి సిలువేరు మంగయ్య, గోశిక కరుణాకర్, లయన్స్ క్లబ్ సభ్యులు, ఇన్స్ట్రక్టర్ రుద్ర బాలభారతి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పెద్దపేట

**కైతలాపూర్ లో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను 62 మంది నిరుపేదలకు కేటాయింపు**

**లబ్ధిదారుని ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**






**కూకట్ పల్లి, మే 27 (క్రైమ్ మిర్రర్) :**హైదరాబాద్ విశ్వ నగరంగా రూపొందాలంటే కలుషితంకాని త్రాగునీరు, రహదారులు, విద్యుత్తు, డ్రైనేజీ వ్యవస్థ వంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కైతలాపూర్ లో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను 62 మంది నిరుపేదలకు కేటాయించారు. దీనికి సంబంధించిన పట్టాలను బుధవారం మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఇందుకు సంబంధించిన ఓ ఇంటిలో మంత్రి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పెద్దపేట వేయడం జరుగుతుందని ఇందులో భాగంగానే ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం, పెట్రోల్ బంకుల కేటాయింపు నూతనంగా కొనుగోలు చేసే బస్సులను మహిళా సంఘాలకు కేటాయించి తద్వారా వారు ఆర్థికంగా ఎదిగేందుకు ఎన్నో పథకాలను చేపట్టిందన్నారు. చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం తీసుకోవడం జరిగిందన్నారు. కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ మాట్లాడుతూ కూకట్ పల్లి లో నియోజకవర్గంలో ఎక్కువ శాతం నిరుపేదలే ఉన్నారని, వారికి అధిక మొత్తంలో నిధులు కేటాయించాలని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కట్టించాలని మంత్రికి విన్నవించారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, కలెక్టర్ మనో చౌదరి, జోనల్ కమిషనర్, ఎమ్మార్వో, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టిపిసిసి అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ ను కొనసాగించాలి

**మార్చాలని కుట్ర చేస్తే సహించేది లేదు**

**ఇప్పాయిపల్లి గౌడ సంఘం నాయకులు**

**బర్ల చిన్న నర్సింహులు గౌడ్**

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** టిపిసిసి అధ్యక్షులుగా ఉన్న మహేష్ కుమార్ గౌడును అధ్యక్ష పదవి నుంచి తొలగించి ఇతరులకు కట్టబెట్టాలని చూస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని ఇప్పాయిపల్లి గౌడ సంఘం నాయకులు బర్ల చిన్న నర్సింహులు గౌడ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మంగళవారం మీడియాతో మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను యధావిధిగా అధ్యక్ష పదవిలో కొనసాగించాలని లేనిపక్షంలో గౌడ సంఘం నుంచి పెద్ద ఎత్తున అన్ని మండల కేంద్రాలలో ధర్నాలు నియోజకవర్గాలలో అవసరమైతే గాంధీభవన్ ను కూడా ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. మహేష్ కుమార్ గౌడ్ ను మార్చాలని కొందరు పనిగట్టుకొని బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. టిపిసిసి అధ్యక్షులుగా ఉన్న మహేష్ కుమార్ గౌడ్ ను మార్చాలనే ఆలోచన మానుకోవాలని, ఈ ఆలోచన బీసీలను రాజకీయంగా అణిచివేసే కుట్రలో భాగమేనని వారు అన్నారు. మహేష్ కుమార్ గౌడ్ టీపీసీసీ అధ్యక్షులుగా ఉన్నప్పటి నుంచి తెలంగాణ రాష్ట్రంలో జరిగిన సర్పంచ్ ఎన్నికలలో మున్సిపల్ ఎన్నికల్లో అలాగే జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే ఉపఎన్నికల విజయంలో మహేష్ కుమార్ గౌడ్ పాత్ర ఎంతో ఉందని,కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీలను ఆదరించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, అందుకే మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ గురించి ఎంతో కష్టపడి పార్టీని ఈ స్థాయికి తీసుకువచ్చాడని, ఆయన కూడా కాంగ్రెస్ పార్టీలో ఉండి ఈ స్థాయికి వచ్చాడని, ఆయనను టీపీసీసీ అధ్యక్ష పదవి



నుంచి మార్చాలని ఆలోచన మానుకోవాలని, 2029 ఎన్నికల వరకు ఆయననే కొనసాగించాలని వారు కాంగ్రెస్ పార్టీ పెద్దలకు పత్రికాపరంగా నర్సింలు గౌడ్ విన్నవించారు. ఈ మీడియా సమావేశంలో ఇప్పాయిపల్లి గ్రామ గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.



## 18వ వార్డులో నీటి బోరును ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్

**చౌటుప్పల్, మే 27, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 18 వ వార్డులో గల అన్నా మెమోరియల్ హై స్కూల్ వెనకాల కాలనీలో ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని వేయించిన నీటి బోరును బుధవారం మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని వార్డు కౌన్సిలర్ బుడ్డ సురేష్ తో కలిసి నూతన బోరును వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 17 వ వార్డ్ కౌన్సిలర్ చింతల ఉమా మహేశ్వరి సాయిలు, కో ఆప్షన్ సభ్యులు పస్తం గంగరాములు, షాధిఖాన చైర్మన్ కరీం, మాజీ వార్డ్ సభ్యులు కాసోజు గోవర్ధనా చారి, లింగా చారీ, మాధని గోపాల్, బొజ్జ రాజు, గోపి, శ్రీరాములు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# రైతులు ఆధునిక సాగుతో అధిక దిగుబడులు సాధించాలి





**పరిగి ఎమ్మెల్యే టి రాంమ్మోహన్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** రైతులు అమెరికా దాంతో అధిక దిక్కబడులు సాధించాలని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి రైతులకు వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతులకు 50 శాతం సబ్సిడిపై పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రజా ప్రతినిధులు,స్థానిక నాయకులతో కలిసి రైతులకు పచ్చిరొట్టె విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ,రైతులు ఆధునిక సాగు పద్ధతులను అనుసరించి పంటల దిగుబడులు పెంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. అనంతరం పరిగి మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్,ఆత్మ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్,కౌన్సిలర్లు, డైరెక్టర్లు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ జీఎస్టి ఇన్స్పెక్టర్గా ప్రమోషన్ పొందిన రవికుమార్



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా చౌడపూరు మండలం మక్తవెంకటాపూర్ తాండ నివాసి జాతీయస్థాయి వాలీబాల్ క్రీడాకారుడు లావుడ్యా రవి కుమార్ కేంద్ర పన్నుల శాఖ ఇన్స్పెక్టర్గా ప్రమోషన్ పొందడం జరిగింది. పేద కుటుంబానికి చెందిన రవికుమార్ వాలిబాల్ క్రీడా అంటే ఎంతో మక్కువతో ఆడేవారని, అంచలంచలుగా వాలీబాల్ క్రీడాలో జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి ఆడుకుంటూ జాతీయస్థాయి క్రీడలో కూడా ఆడి పట్టు సాధించారని తాండవాసులు అభిప్రాయం వ్యక్తం చేశారు. క్రీడలపై ఉన్న మక్కువతో వాలిబాల్ క్రీడాను ఎంచుకొని సెంట్రల్ జీఎస్టి ఇన్స్పెక్టర్గా ప్రమోషన్ పొందడం శుభపరిణామని తాండాలో లావుడ్యా రవికి సోషల్ మీడియాలో శుభాకాంక్షలు ప్రశంసలు వెల్లువెత్తుతున్నారు. నేటి తరం యువకులు కూడా పాఠశాల స్థాయి నుంచి క్రీడల్లో రాణించి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో రాణించాలని, లావుడ్యా రవి లాగా ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడాలని పలువురు మండల స్థాయి నాయకులు యువతకు దిశా నిర్దేశం చేస్తున్నారు.